# నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూలై 10, 2025 | సంపుటి - 20 | సంచిక 179 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## గుజరాత్‌లో ఘోరప్రమాదం
### వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
### 9మంది మృతి.. పలువురికి గాయాలు



అహ్మదాబాద్ : గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. మిగతా 2లో

## దేశవ్యాప్తంగా కార్మికసంఘాల బంద్



2

**బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు**

**దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం**

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి.

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది


**వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు**

**కాలి బూడిదై ఉంటారని వెల్లడి.. కుటుంబాలకు సమాచారం**

హైదరాబాద్ : సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. 2



## నమీబియా పర్యటనలో మోడీ
### ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



న్యూఢిల్లీ : నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. మిగతా 2లో



## సీసీఐ, ఎస్ఐఐఎల్ పునరుద్ధరణకు చొరవ చూపండి
### కేంద్ర మంత్రి కుమారస్వామికి మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి

హైదరాబాద్ : తెలంగాణలో మూతపడిన రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణకు చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామిని కలిసి ఆ మేరకు వినతి పత్రం సమర్పించారు. 'పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన ద్వారా జాతీయ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి గణనీయంగా దోహదపడాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. ఈ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణలో మూతపడిన పరిశ్రమల పునరుద్ధరణపై దృష్టి సారించాం. పెద్దపల్లిలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్ సీఎల్) విజయవంతంగా నడుస్తోంది. ఇదే మాదిరిగా ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలోని స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్)ను పునరుద్ధరిస్తే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామికాభివృద్ధికి మేలు జరుగుతుంది. 2లో





## జర్నలిస్ట్ స్వేచ్ఛకు ఘన నివాళి
### టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్ట్ "స్వేచ్ఛ యాదిలో" కార్యక్రమం

హైదరాబాద్ : ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించి, సమస్యలు పరిష్కరించిన సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ అర్థాంతరంగా మృతి చెందడం బాధాకరమని వక్తలు పేర్కొన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ "స్వేచ్ఛ యాదిలో " కార్యక్రమం ద్వారా జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్, టియు డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, సీనియర్ జర్నలిస్టు రమణ కుమార్, యోగానంద్, నవీన్ కుమార్ యార, బాపూరావు, గోపరాజు, కవిత తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీనియర్ పాత్రికేయులు సరిత అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వేచ్ఛ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, దోషులకు కఠిన శిక్ష పడేలా పోరాటం చేద్దామని అన్నారు. మిగతా 2లో

# అసెంబ్లీ కాదంటే.. ఫామ్‌హౌస్‌లో చర్చకు సిద్ధం

### నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ళు తరలిస్తారా
### నీటి వాటాలపైమీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

### నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
### మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

**ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు**


**జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్**

**బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్**

**ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు**

**పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్**

గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీశారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు.



హైదరాబాద్ : తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయకట్టు- ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డికి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ళు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. మిగతా 2లో



## మధ్యాహ్న భోజనానికే కరువు

**విద్యార్థుల కడుపునింపడం గురించీ ఆలోచించాలి**

**విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ మిగతా 2లో



## ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం
### రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం
### హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతో పాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. మిగతా 2లో

# గుజరాత్‌లో ఘోరప్రమాదం

ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉవ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# జర్నలిస్ట్ స్వేచ్ఛకు ఘననివాళి

తన కూతురు చదువులకు ఆర్థికంగా సహాయం చేసి ఆదుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అల్లం నారాయణ మాట్లాడుతూ ఒక చిన్న పిల్ల తన తండ్రి వద్దకు ఎలా వస్తుందో.. స్వేచ్ఛ అలా తన దగ్గరకు వచ్చేదని ఈ సందర్భంగా గుర్తు చే చేసుకున్నారు. ఎంతో తెలివిగా చర్చలు నిర్వహించే మహిళా జర్నలిస్టుల్లో స్వేచ్ఛ ముందు వరుసలో ఉండేది అన్నారు. ఏ మీడియా అయినా వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూడడం సరికాదని, మృతి తర్వాత యూట్యూబ్ ఛానల్స్ స్వేచ్ఛ ను మరో మారు చంపే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన తర్వాత నైనా వారి కుటుంబాన్ని స్వేచ్ఛగా ఉండనిద్దామని, మృతికి కారకుడైనా పూర్ణకు శిక్షపడేలా అందరం పోరాడాల్సిందన్నారు. స్వేచ్ఛ పనిచేసిన మీడియా యాజమాన్యంతో మాట్లాడి తన కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామని టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాకేష్ రెడ్డి, సోమేష్, సూరజ్, లక్ష్మీనారాయణ, అమిత్ భట్టు, బుచ్చన్న, ప్రియా, మల్లీశ్వరి, ఈశ్వరి, కరుణ, బిజిగిరి శ్రీనివాస్, ఆగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# నమిబియా పర్యటనలో మోడీ



స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తుంది. ఆ దిశగా కేంద్రం చర్యలు తీసుకోవాలి' అని కోరారు. 'మా విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి కుమార స్వామి సానుకూలంగా స్పందించారు. ఆ రెండు పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు' అని మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# నమిబియా పర్యటనలో మోడీ

ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

# ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం

సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# యెమెన్ జాతీయుడి హత్య కేసు

## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష
## క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు
## జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై9 : యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు- పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్థించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి.

# అసెంబ్లీ కాదంటే.. ఫామ్‌హౌస్‌లో చర్చకు సిద్ధం

స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నరలో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచులను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు-ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్‌ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని -ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

## మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా

హైదరాబాద్,జూలై9 : భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# మధ్యాహ్న భోజనానికే కరువు

ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా అని అన్నారు. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు-పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

## విధ్వంసకర రాజకీయాలకు పెట్టింది పేరు
## మామిడిరైతులపై మొసలి కన్నీరు
## ప్రభుత్వం అండగా నిలిచిన తరవాత డ్రామాలు
## మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

అమరావతి,జూలై9 : రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాకటలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్ధమని అన్నారు. బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. రైతుల సమస్య పరిష్కరించాలన్న ఆలోచనే జగన్‌కు లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు. రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చూడటమే జగన్ ఉద్దేశంగా కనబడుతోంది. ముందుకెళ్లిన కారు వెనక్కి రావడం.. పక్కకు రావడం అంతా ఓ ఎ÷-లాన్. చిత్తూరు జిల్లా రైతు ప్రకాశ్‌రెడ్డి తోటలోని మామిడిని ముందే అమ్మేశారు. జగన్ కారు వచ్చాక ట్రాక్టర్ల నుంచి మామిడిని కింద పోశారు. ముందుగా వేసుకున్న ఎ÷-లాన్ ప్రకారమే రోడ్లపై మామిడిని పోశారు. మామిడిని ముందే తోటలోకి చేరవేసి జగన్ వచ్చినప్పుడు ఇలా చేశారు. క్రిమినల్ మైండ్‌తోనే ఇలాంటి పనులు చేస్తున్నారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**కనీస ధరలు చెల్లించకుండా మోసం**

**ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా**

**రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి**

**బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్**



చిత్తూరు,జూలై9 : మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

# నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా

**మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి**

**పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ**

**మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్**



కరీంనగర్,జూలై9 : తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు. విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య**

న్యూఢిల్లీ,జూలై9 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉంది

**పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధం**

**బిజెపి మహిళానేత మాధవీలత**

హైదరాబాద్,జూలై9 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉందని, పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగాఉన్నానని, బిజెపి మహిళానేత మాధవీలత అన్నారు. అయితే పార్టీ తీసుకునే ఎలాంటి నిర్ణమైనా కట్టుబడి పనిచేస్తానని అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవీత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో ఇలా వీడి వెల్లడం సరికాదన్నారు. సమస్యలను చర్చించుకోకుండా బహిరంగంగా విమర్శలు చేయడం కూడా సరికాదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు- వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవి లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ ఇటీవల అనార్యోగంతో మరణించారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనిపై మరికొద్ది రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికపై మాధవి లత స్పందించడం ద్వారా తాను బరిలో ఉంటానని సంకేతాలు ఇచ్చారు.

# మంత్రుల తీరుపై సిఎం చంద్రబాబు అసహనం

**బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు**

**కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు**



అమరావతి,జూలై9 : మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా కుట్రలు

**విచారణ జరిపిస్తామని కేబినేట్ భేటీలో వెల్లడి**

అమరావతి,జూలై9 : ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొ-ద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు.

# ఎస్‌ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

**హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోమన్రావు అరెస్ట్**

హైదరాబాద్,జూలై9 : ఎస్‌ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్‌ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్‌ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్‌ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్‌ఆర్‌హెచ్ ఒప్పుకుంది. తనకు వ్యక్తిగతంగా 10శాతంటికెట్లు- కావాలని జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఇలా 30 శాతం టిక్కెట్లు- కావాలంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జగన్మోహన్ రావు బెదిరించినట్లు- తేలింది. వ్యక్తిగతంగా టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్‌ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. టికెట్లు- ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందులకు గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు- విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయ్యింది. దీంతో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది.

# రాజస్థాన్ చురులో కుప్పకూలిన జెట్

**ఇద్దరు పైలెట్లు దుర్మరణం**

జయపుర,జూలై9 : రాజస్థాన్ లోని చురు జిల్లాలో భానుడా గ్రామ సమీపంలో భారతవైమానిక దళానికి చెందిన జాగ్వార్ ఫైటర్ జెట్ కూలి, ఇద్దరు పైలెట్లు మరణించారు. ఐదు నెలల్లో జాగ్వార్ యుద్ధ విమానాలు కూలిన మూడో సంఘటన ఇది. విమానం పంటపొలాల్లో కూలిపోవడంతో ధ్వంసమైంది. తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఇద్దరు పైలెట్ల మృతదేహాలను కనుగొన్నారు. బుధవారం మధ్యాహ్నం 1:32 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. జాగ్వార్ ప్రమాదాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ధృవీకరించింది. రాజస్థాన్ లోని చురు సమీపంలో సాధారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెళ్తున్న ఐఏఎఫ్ జాగ్వార్ శిక్షణ విమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలిందని ఇద్దరు పైలట్లు- మరణించారని, పౌర ఆస్తికి ఎలాంటి నష్టం కలుగలేదని ఐఏఎఫ్ ప్రమాదం వల్ల మరణించిన పైలట్ల కుటుంబాలకు అండగా నిలుస్తామని ప్రకటించింది. రాజస్థాన్ లో ఐఏఎఫ్ పలు వైమానిక స్థావరాలను నిర్వహిస్తోంది. జోధ్ పూర్, బికనీర్ లో ప్రధాన స్థావరాలు ఉన్నాయి. పంటపొలాల్లో జాగ్వార్ ఫైటర్ జెట్ పెద్ద శబ్దంతో కుప్పకూలడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వారే పరుగుపరుగున ప్రమాద స్థలానికి వచ్చి మంటలను ఆర్పేయత్నం చేశారు. ఐదు నెలల్లో కుప్పకూలిన ఐదో జాగ్వార్ జెట్ ఇది. మార్చ్ 7న అంబాలాలో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక సమస్యతో జాగ్వార్ కూలిపోయింది. పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఏప్రిల్ 2న గుజరాత్ లోని జామ్ నగర్ సమీపంలో జాగ్వార్ ట్విన్- సీటర్ -ట్రైనర్ విమానం కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లలో ఒకరు చనిపోగా,మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఏడాది ఇప్పటివరకూ ఐఏఎఫ్ ఐదు ప్రమాదాలను చూసింది. మొదట ఫిబ్రవరి 6న గ్వాలియర్ నుంచి బయలుదేరిన మిరజ్ 2000 విమానం మధ్యప్రదేశ్ శివపురి సమీపంలో కూలిపోయింది. ఇద్దరు పైలెట్లు- సురక్షితంగా బయటపడ్డారు. మార్చ్ 7న అంబాలా జాగ్వార్ ప్రమాదం జరిగిన రోజునే, తూర్పు సెక్టార్ లోని బాగ్డోగ్రా ఎయిర్ బేస్ వద్ద ఏఎన్- 32 కార్గో విమానం ప్రమాదానికి గురైంది. తరచు విమాన ప్రమాదాల ఆందోళన కలిగిస్తున్నాయి. 2017-2022 మధ్య 20 యుద్ధవిమానాలు కూలిపోయాయని, ఏడు హెలికాప్టర్లు, ఆరు శిక్షణ విమానాలు ఒక రవాణా విమానం కూలిపోయిందని గత డిసెంబర్ లో పార్లమెంటుకు ప్రభుత్వం సమర్పించిన నివేదికలో పేర్కొంది.

# కల్తీకల్లు ఘటనలో మరొకరు మృతి

**ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్**

హైదరాబాద్,జూలై9 : కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. కల్తీ కల్లు తాగి చనిపోయినట్లు- తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. కల్తీకల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో ఉంటూ సీతారాం మేస్త్రీగా పని చేస్తున్నాడు.

# సంపాదకీయం

## రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం



### స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు
### సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది

న్యూఢిల్లీ,జూలై9 : ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు– పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు–న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్తిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

## కల్తీకల్లు బాధితులకు మంత్రిజూపల్లి పరామర్శ

### కల్లు తాయారీదారులను వదలమని హెచ్చరిక

హైదరాబాద్,జూలై9 : నగరంలో కల్తీ కల్లు వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు సీరియస్ అయ్యారు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లును అరికడతామని అన్నారు. నగరంలో కలుషితమైన కల్లు తాగి 19 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాగా బాధితుల్లో ముగ్గురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న కల్లు బాధితులని మంత్రి జూపల్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో 19 మంది గత ఆదివారం కల్లు తాగారు. అయితే, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. దీంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన బాధితులను ఆసుపత్రికి తరలించారు. నిమ్స్ లో 15 మంది చికిత్స పొందుతుండగా, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. అంతేకాకుండా మరో వ్యక్తి ఇంట్లోనే మృతి చెందారు. మృతులు తులసిరామ్ (47), బొజ్జయ్య (55), నారాయణమ్మ (65)గా గుర్తించారు. మృతులంతా హెచ్‌ఎంటీ– హిల్స్ సాయిచరణ్‌కాలనీకి చెందినవారిగా అధికారులు తెలిపారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుపతి,జూలై9 : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం స్వామివారి దర్శనం కోసం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో శ్రీవారి సర్వదర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 21 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి భక్తులకు 12 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు.

## ఎసిబి వలలో మహిళా అధికారి

### 8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,జూలై9 : రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

## తొలి అడుగులో.. సమస్యల వెల్లువ

### మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన
### పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు
### సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ


అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పుంఖాను పుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకుచిత్తశుద్దితో ముందుకు వెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య సరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు– నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికీ నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్‌ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటు–ంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో అప÷–లోడ్ చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతలు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయితీలు, మండల పరిషత్, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

## తెలంగాణమంతా రామనామ యాత్ర

రంగడు వెలిసిన పుణ్యధామం పండరీపురం. ఆ పుండరీక వరదుడు కొలువుదీరిన అపర పండరి మన తెలంగాణలోనూ ఉంది. అదే సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని పాండురంగ ఆశ్రమం. భక్తులకు కొంగుబంగారమై విలసిల్లుతున్న ఆశ్రమం ఇప్పుడు శతకోటి రామనామ సంకీర్తనోద్యమానికి కేంద్రమైంది. ఈ నాదోపాసనలో పల్లెలన్నీ పల్లవిస్తున్నాయి. ఊరూరా ఆధ్యాత్మిక తరంగిణులు ఊరుతున్నాయి. ఒక్క గ్రామంతో మొదలైన భజనోత్సవంలో ఇప్పుడు వంద పల్లెలు భాగమయ్యాయి. రామనామామృతంలో పరవశిస్తున్నాయి. తెలంగాణ పండరిగా పేరొందిన పాండురంగ ఆశ్రమాన్ని వందేండ్లకు పూర్వం యతివర భావానంద భారతీ స్వామివారు నెలకొల్పారు. శతాబ్దం కిందట స్వామివారు 'రామనామ' సంకీర్తన ఉద్యమాన్ని నిర్విరామంగా నిర్వహించారు. స్వామివారి భక్తుడు రుక్మాభట్ల విధుమౌళి శాస్త్రి నేతృత్వంలో వంద భజన సంఘాలు ఏర్పడి, ఆనాడు భక్తి ఉద్యమాన్ని కొనసాగించాయి. తర్వాతి కాలంలో స్వామివారి పూర్వాశ్రమ కుమారుడు మహాత్మ అప్పాల విశ్వనాథ శర్మ 'భగవత్ సేవా సమాజం' సంస్థను స్థాపించి నామ సంకీర్తనను కొనసాగించారు. ఆ మహితాత్ములు ఏర్పరచిన దారుల్లో ఇప్పుడు భక్తి ఉద్యమం మళ్లీ పురుడు పోసుకున్నది. లోక కల్యాణం కోసం ఆశ్రమ నిర్వాహకులు సంకల్పించిన 'శతకోటి హరేరామ నామ జపయజ్ఞం'లో అశేష సంఖ్యలో భక్తులు భాగమవుతున్నారు. జగదేవపూర్ గ్రామంతో మొదలైన సంకీర్తన ఉద్యమం ఇప్పుడు వంద ఊళ్లలో నిర్విఘ్నంగా కొనసాగుతున్నది.

### నగర సంకీర్తనం

ప్రతి ఏకాదశికి సామూహిక నామ సంకీర్తన నిర్వహిస్తున్నారు. ఏకాదశి వేకువ జామునే ఆయా గ్రామాల్లోని భక్తులంతా ఒక్కచోటుకు చేరుకుంటారు. చిరుతలతో కొందరు, తాళాలతో ఇంకొందరు. అందరూ భక్తిభావంతో 'నగర సంకీర్తన'కు కదులుతారు. 'హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే?' మహామంత్రాన్ని మనోహరంగా ఆలపిస్తూ ముందుకుసాగుతారు. ఊరంతా తిరిగి రాములవారి కోవెల దగ్గరో, అంజన్న ఆలయం దగ్గరో కాసేపు ఆగి భజన నిర్వహిస్తారు.



ఆధ్యాత్మికం

# ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ



**శంకరపట్నం, జూలై 9,:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుదవారం ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు. వంటశాలలో కుళ్ళిపోయిన సరుకులను, వసతి గృహ ఆవరణలో ముళ్ళపోదలు, డస్ట్ బిన్‌లలో వర్షపు నీటి నిల్వలు, చెత్త చెదారాన్ని పరిశీలించి డయోరియాపై ముందు జాగ్రత్త సూచనలు చేసి జిల్లా కలెక్టర్ కు ఫోటోల ద్వారా పరిస్థితిని తెలియజేసినట్లు ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రావణ్ కుమార్ తెలిపారు. హెూమియో వైద్యురాలు సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, సూపర్ వైజర్ సరోజినీ దేవి, సూపర్వైజర్ అనీల్, ఎంఎన్‌ఎం శ్రీవాణి ఆశా వర్కర్ లక్ష్మీ తనిఖీలో పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ శ్రీధర్



**పెద్దపల్లి ప్రతినిధి :** పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. బుధవారం రోజున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జమాతే ఇస్లామీ హింద్ చిన్న పిల్లల విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన "మట్టిలో చేతులు - భారతదేశంలో హృదయాలు" కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణం గురించి జమాతే ఇస్లామి హింద్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి పిల్లవాడు చిన్ననాటి నుండే పర్యావరణం గురించి ఆలోచించే దిశగా జమాతే ఇస్లామీ హింద్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మహెూన్నతమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ చిన్నపిల్లల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆయేషా, వసీం, సబిహా, రవీందర్, విజయ్, మొయిన్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ ఆసుపత్రి సిబ్బంది మరియు సి ఐ ఓ పిల్లలు, మెంటర్లు మలీహ ఇరం, మహ్మూద, నాజియా పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ



**ముత్తారం.జులై.09.:** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో నిమ్మతి చంద్రయ్య మరణించగా వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముత్తారం గ్రామంలో ఇటీవలే పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అమ్ము కుమార్‌ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,శేరు స్వామి, గట్టు రమేష్, ఓడ్నాల రవీందర్, తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు





**పెద్దపల్లి ప్రతినిది:** సహకార సంస్థల వల్ల సభ్యులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2024లో 2025 అంతర్జాతీయ సంవత్సరంగా ప్రకటించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థినులకు మెరుగైన ప్రపంచ నిర్మాణానికి సహకార సంఘాల ఆవశ్యకతపై అవగాహణ కల్పించారు. జిల్లా సహకార అధికారి శ్రీమాల పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా స్థితిస్థాపకమైన, సమానమైన, స్థిరమైన సమాజం నిర్మాణంలో సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి కల్పన, కాకతీయ సహకార సంస్థ శిక్షకులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ నితిన్ రావు, సూపర్ వైజర్ సాగర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పెద్దపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి మదన్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్ష ఒత్తిడి వల్లే ఉద్యోగాలపై కేంద్రం నిర్ణయం

## ◆ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి** పదేళ్ల తర్వాత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఉద్యోగాల నియామక అవసరం గుర్తొచ్చిందని, తాజాగా ప్రారంభించిన ఎంప్లాయ్ మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్(ఈఎల్ఐ) పథకం కూడా ప్రతిపక్షాల ఒత్తిడివల్లే తీసుకురావాల్సి వచ్చిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. పార్లమెంటు బడ్జెట్ చర్చల్లో ఈ విధానాన్ని ప్రతిపాదించానని, ఇప్పుడు కేంద్రం అదే పథకాన్ని తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. ఇది చాలా ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇప్పుడు దేశంలో ఉద్యోగ రేటు 45 ఏళ్లలో అత్యధిక స్థాయికి చేరిందని, కోవిడ్ సమయంలో కోట్లాది మంది తమ ఉపాధిని కోల్పోయిన సమయంలో కేంద్రం మౌనం వహించిందని విమర్శించారు. ఈఎల్ఐ పథకం విజయవంతం కావాలంటే నకిలీ గణాంకాలు కాదు, నిజమైన ఉద్యోగావకాశాలు కలగాలన్నారు. ఎంఎస్ఎంఈలు, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పూర్తి పారదర్శకత, బాధ్యత ఉండాలని, మన దేశానికి గ్లాసీ గణాంకాలు అవసరం కాకుండా ఉద్యోగాలు కావాలని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలే ముఖ్యం అనే ఆర్థిక తత్వం రావాలని, ఇదే నా పోరాట దిశ అని చెప్పారు. కేంద్రం ఇప్పుడు విన్నందుకు ఆనందంగా ఉంది కానీ, ప్రతిసారీ కదలడానికి పదేళ్లు, ప్రతిపక్ష ఒత్తిడి అవసరం అవ్వకూడదు అంటూ బీజేపీకి సందేశం ఇచ్చారు.

# ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీవ్రంగా ఉద్యమించిన ఏబివిపి

- ◆ దేశంకోసం ప్రాణాలర్పించిన కార్యకర్తలు
- ◆ తెలంగాణా ఉద్యమానికి ఊపిరిలూదిన నాటినేతలు
- ◆ స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ప్రాంతప్రముఖ్ స్వామి



**పెద్దపల్లి ప్రతినిధి** కాంగ్రెస్ అధినేత్రి ఇందిరాగాంధి హయాములో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఏబివిపి చేపట్టిన ఉద్యమం వల్ల ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, దీంతో ఇంధిరాగాంధీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవలసి వచ్చిందని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ప్రాంతప్రముఖ్ పోతురాజు స్వామి తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 77వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పెద్దపల్లిలో మంగళవారం చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో అతికొద్ది మంది విద్యార్థులతో స్థాపించబడ్డ ఏబివిపి అనతికాలంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద క్రమశిక్షణ గల సంస్థగా నిలబడిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు అండగా ఉంటోందన్నారు. దేశంకోసం 44మంది కార్యకర్తలు తుపాకీగుండుకు గుండెను అడ్డుపెట్టి జాతీయవాదం కోసం రాడికల్స్ ను ఎదురించారని గుర్తు చేశారు. దొంగచాటుగా దేశంలోకి చొరబడుతున్న బంగ్లదేశ్ చొరబాటుదారులకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించిందన్నారు. జాతీయవాదులపై కేరళలో జరుగుతున్న మారణహెూమానికి నిరసంగా లక్షమందికి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కేరళ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఆందోళన చేసి, ప్రత్యర్థుల గుండెల్లో నిద్రపోయిందని తెలిపారు. ఆర్టికల్ 370రద్దు చేయడంలో ఎన్నో ఏళ్లుగా చేసిన ఉద్యమం ఫలితంగా అక్కడి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నారని, విద్య జాతీయకరణ నినాదమే ప్రస్థుతం పార్లమెంటులో చట్టమై నూతన జాతీయ విద్యా విధానం అమలవు తోందన్నారు. నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేలమంది విద్యార్థులతో రక్తదానం చేసిన ఘణత ఏబివిపికి దక్కిందన్నారు. దేశం కోసం పనిచేసే ఏబివిపిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి సాయితేజ, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ రాసురి ప్రవీణ్, నగర కార్యదర్శి అజయ్, నాయకులు రిషి, అరవింద్, దినేష్, గణేష్, అభిరామ్, హర్ష, కీర్తన, సాత్విక, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

◆ శ్రమశక్తిని దోచుకునే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి ◆ తెలంగాణ ప్రభుత్వం 10 గంటల పని దిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

◆ జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి ◆ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



**పెద్దపల్లి ప్రతినిధి :** కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ శక్తిని దోచుకునే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 8 గంటల పనిని 10 గంటలు చేస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, మాట్లాడుతూ శ్రమ శక్తిని దోచి కార్పొరేట్లకు అధిక లాభాలు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్ లను తెస్తున్న విషయం తెలిసిందేనని, దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీ యావత్ కార్మికలోకం సార్వత్రిక సమ్మెలోకి వెళ్తుందన్నారు. పుండుమీద కారం చల్లినట్టు కార్మికవర్గాన్ని మరింత రెచ్చగొడుతూ గుజరాత్లో కార్మికులు పదిగంటలు పనిచేయాలని అక్కడి బీజేపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అచ్చం దాన్నే కాపీ కొట్టి కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం పదిగంటల పనిని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ రెండు రాష్ట్రాల బాటలోనే నడుస్తూ కార్మికులకు 10 గంటల పనిని చట్టబద్ధం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పార్టీలు వేరైనా, బూర్జువా పాలకవర్గ నేతల ఆలోచనలు ఒక్కటేనని చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ అవసరం లేదేమో అన్నారు. ప్రపంచకార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని, 'మే'డే స్ఫూర్తి, మానవత్వ విలువల్ని ప్రభుత్వాలు మంటగలుపు తున్నాయని, నాలుగు లేబర్లు అమల్లోకి వస్తే దేశంలో కార్మికులకు కనీస భద్రత, కనీస వేతనాలు, సెలవులు వంటి అనేక అంశాలను కోల్పోవాల్సి వస్తుందని జాతీయ కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ తరహా నిర్ణయం తీసుకోవడాన్ని ఆ సంఘాలన్నీ తప్పుపడు తున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం సమ్మెబాట పట్టిందన్నారు. వెంటనే జీవో నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్, మసూద్, సంజీవ్, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైకుంఠం, సత్యనారాయణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, సిఐటియు నాయకులు బొంకూరి సాగర్, కొండయ్యా, మరియా, గౌస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయికి దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు: ఎస్ఐ సిరిసిల్ల అశోక్




**ఇల్లంతకుంట, జూలై 9,** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని యువత గంజాయికి దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఎవరైనా గంజాయి సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ హెచ్చరిస్తూ ప్రకటన విడుదల చేశారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు కొంతమంది ఫోన్లో ఆన్లైన్ యాప్ లు డౌన్లోడ్ చేసి బెట్టింగ్ లకు పాల్పడుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుపై దృష్టి సారించేలా చూస్తూ ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వకూడదన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడక ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,ఒకవేళ ప్రమాదం జరిగితే లైసెన్స్ లేకుంటే ఇన్సూరెన్స్ వర్తించదని కాబట్టి సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఇక రెవెన్యూ శాఖ ద్వారా మాత్రమే ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఇసుక సరఫరా చేస్తుందని కానీ కొంతమంది ట్రాక్టర్ల యాజమానులు పక్కదారి పట్టించేలా అక్రమ రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తూ త్రిబుల్ రైడింగ్,మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ హెచ్చరించారు.

# చలో బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**బెజ్జంకి, జూలై 9,:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలోని చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఛలో బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ బేగంపేట - బెజ్జంకి డబుల్ రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న బెజ్జంకి మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గన్నేరువరం మీదుగా గుండ్లపల్లి స్టేజ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని, ర్యాలీకి మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,తాజా మాజీ సర్పంచ్లు చింతల పల్లి సంజీవ రెడ్డి, అన్నాడి సత్యనారాయణ రెడ్డి,జెల్ల అయిలయ్య యాదవ్,నాయకులు చెలుకల తిరుపతి రెడ్డి, ముక్కిస తిరుపతి రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, నలువాల స్వామి, గుబీరే మల్లేశం, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, విద్యార్థి విభాగం, యువజన విభాగం, ఎస్సీ సెల్ నాయకులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి
- గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు
- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం ద్వారా నిరుపేద చిన్నారులకు మెరుగైన వైద్యం
- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి, ముగ్గులు పోసి, భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి :** నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.బుదవారం పెద్దపల్లి మండలంలోని చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీలు, మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే విజయరమణ రావు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరంనర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణాలు చెప్పట్టడం జరుగుతుందాని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని, కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రిలో అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మహాలక్ష్మి అమ్మవారి శాకాంబరి ఉత్సవం



**రామగిరి, జూలై 09:-** ఆషాడ మాసం, వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాన్ని గురువారం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలుతో పాటు సామూహిక శ్రీ లలితా పారాయణాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవారి మూలవిరాట్ తో పాటు ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల కూరగాయలు, పూలతో అలంకరించినన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయడంతో పాటు తీర్థ అన్నప్రసాదాలు స్వీకరించాలను కోరారు.

# 19వ ఏరియా లెవల్ త్రైపాక్షిక రక్షణ సమావేశ ఏర్పాట్ల పరిశీలించిన అర్జీ 1 జిఎం



**గోదావరిఖని ప్రతినిధి :** అర్జీ.1 ఏరియాలో గురువారం రోజు బంగ్లాస్ ఏరియా గెస్ట్ హౌస్ నందు నిర్వహించనున్న 19వ ఏరియా లెవల్ త్రైపాక్షిక రక్షణ సమావేశం కు సంబంధించి చేపట్ట వలసిన ఏర్పాట్లు, ప్రణాలికలను అధికారులతో కలిసి అర్జీ 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ పరిశీలించటం జరిగింది. 19వ ఏరియా లెవల్ త్రైపాక్షిక రక్షణ సమావేశంలో" రక్షణ, సంక్షేమం, సివిల్ హాస్పిటల్ కు సంబందించి వివిధ యునియన్ల నుండి వారి సలహాలు, సూచనలతో కూడిన త్రైపాక్షిక రక్షణ సమావేశం ఉన్నందున ఇందుకు సంబందించి అన్ని గనులు ఉపరితల గనులకు సంబందిచిన వివరాలను పూర్తి స్థాయిలో సిద్దం చేసుకోవాలని సూచించారు. ఇట్టి త్రైపాక్షిక రక్షణ సమావేశం కు సంబందించిన అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టాలని వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యస్.ఓ.టు జియం ఆంజనేయ ప్రసాద్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, ఏరియా సేఫ్టి అధికారి సాయి ప్రసాద్, డిజీ.ఎం ఫారెస్ట్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఐ.టి మేనేజర్ రాజేష్, ఏరియా వర్క్ షాప్ చంద్ర శేఖర్, సివిల్ సూపర్ వైజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి



**రామగిరి, జూలై 09:-** మంథని మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధుల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల, చేసిన ఖర్చుల వివరాలు తెలుపుతూ పూర్తి వివరాలు అందించాలని కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా తనకు పూర్తి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలని బుధవారం పోతారం గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించారు. 2018 నుండి 2025 జూన్ వరకు ప్రతి సంవత్సరం గ్రామంలో ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు వాటికి సంబంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

# గంజాయి తరలిస్తున్న నలుగురు యువకులు అరెస్టు...

- సుమారు 3.75 లక్షల విలువైన గంజాయి 2 బైకులు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం..
- గంజాయి, మత్తు పదార్థాలు తరలించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు..
- ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్




**జమ్మికుంట జులై 9 :** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఎఫ్సీఐ గోడౌన్ సమీపంలో నిషేధిత గంజాయి అమ్మేందుకు తరలిస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు హుజురాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు. బుధవారం నాడు జమ్మి కుంట టౌన్ పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ రామ కృష్ణ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదం సమీపంలో నిషేధిత గంజాయి విక్రయించేందుకు నలుగురు వ్యక్తులు వస్తున్నారని పక్కా సమాచారంతో పెట్రోలింగ్ చేస్తుండగా రెండు బైకులపై నలుగురు యువకులు పట్టుకుని విచారించి వివరాలు సేకరించినట్లు చెప్పారు. వారివద్ద నుండి సుమారు రూ.3.75 లక్షల విలువగల 15 కిలో ల గంజాయి, 2బైకులు. 4 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన నిందితులు పాశం తరుణ్, మహమ్మద్ అఫ్రిద్, జంగం శశిప్రీతం, బండి పూర్ణ చందర్‌లు అని తెలిపారు. వీరు ఆంధ్రప్రదేశ్ లోని సీలేరు ప్రాంతం నుండి కరీంనగర్‌కు గంజాయి తీసుకువచ్చి సేవిస్తూ, విక్రయిస్తున్నట్లు తెలిపారు. యువకులు గంజాయి బారిన పడవద్దని, ఎవరైనా గంజాయి విక్రయించిన, సేవించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి సేవించిన తర్వాత వారిని పట్టుకునేందుకు గాను తమ వద్ద ప్రత్యేక పరికరాలు ఉన్నాయని ఏసీపీ అన్నారు. ఎవరైనా ఈజీ మనీ కి అలవాటు పడి మత్తు పదార్థాలు తరలించిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్నందుకు పోలీస్ సిబ్బందిని ఏసిపి మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ సతీశ్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ యాకూబ్, కానిస్టేబుల్‌లు అబ్దుల్ ఖదీర్, ఆర్ జలేందర్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం

## దరఖాస్తులకు గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రకటన



**గోదావరిఖని ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు. గతేడాది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

# కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు..




**జమ్మికుంట జూలై 9:** దేశవ్యాప్తంగా బుధవారం రోజున జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెకు మద్దతుగా జమ్మికుంట పట్టణంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతుగా సమ్మెలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, ఏ బూసి. సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులకు ఏ విధంగా అయితే నష్టం వాటిల్లుతుందో అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా 44 కార్మిక చట్టం ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే జర్నలిస్టులకు ఉన్నటువంటి రైల్వే పాసులను రద్దుచేసి ఇప్పటివరకు పునరుద్ధరించలేదని , రైల్వే పాస్ లను వెంటనే ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి. సంతోష్, జిల్లా నాయకులు ఖాజా ఖాన్, వలిపిరెడ్డి శ్రీనివాస్,కందుకూరి రాజు, అంబాల శ్రీరామ్, పెద్ది సంతోష్, వంశీకృష్ణ, బదుగు రవికుమార్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేసేందుకు వచ్చిన వాళ్ళకు సైతం సముచిత స్థానం

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్, జూలై 9,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డీలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కరివేద సింగారెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కరివేద సుధాకర్ రెడ్డి, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్యతో పాటు వివిధ సంఘాల నాయకులు బుధవారం కాంగ్రెస్ లో చెరగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడి ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంకట్టగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని, కాంగ్రెస్ విధానాలు నచ్చి చాలా మంది కాంగ్రెస్ లో చేరేందుకు ముందుకు వస్తుండగా కలిసి పనిచేసేందుకు వచ్చే వారికి సైతం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, చెన్నబోయిన రవి, పోలు రాము, రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, తమ్మనవేణి రమేశ్, రెడ్డిగాని రాజు, బుర్ర అజయ్, తూము శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ.2 ఏరియాలో "సమ్మె" సక్సెస్

## • కార్మికులకు ఐక్యవేదిక నాయకుల విప్లవ అభివదనాలు

**యైటింక్లయిన్ కాలని. :** కార్మికవర్గ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. బుధవారం జాతీయ కార్మిక సంఘాల తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో, సింగరేణి రామగుండం 2వ ఏరియా కార్మికులు కదం కలిపి సమ్మె సక్సెస్ చేశారు. ఫలితంగా రామగుండం వకీల్ పల్లె గని కార్మికులు సమ్మెలో సంపూర్ణంగా కదం కలుపగా, ఓసీపీ.3 ప్రాజెక్టు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో మాత్రం స్తానిక యాజమాన్యం కొద్దిమంది కార్మికులతో ఎన్.టి.పి.సి విద్యుత్ ప్లాంటు కు బొగ్గు రవాణా పనులు చేపట్టారు. మొత్తానికి సమ్మె సక్సెస్ అయింది. ఇక సమ్మె విజయవంతం చేసిన కార్మికులకు సింగరేణి కార్మికసంఘాల ఐక్యవేదిక ఏరియా నాయకులు అభినందనలు, విప్లవాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 కోడ్ లకు వ్యతిరేకంగా, ఐక్యవేదిక ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన ఏరియా కార్మికులకు, ఐక్యవేదిక లో భాగస్వాములైన కార్మిక సంఘాల నాయకులకు, మద్దతు తెలిపిన రాజకీయ సంఘాల నాయకులకు ఏరియా ఐక్యవేదిక నాయకులు అభివందనాలు, విప్లవాభివదనాలు తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం దిగివచ్చి కార్మిక వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలు (4 కోడ్ లను) రద్దుచేసి, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కుదరదని మొండికేస్తే, నిరవధిక సమ్మెకు సైతం వెనుకాడబోమని నాయకులు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక సమ్మె సక్సెస్ లో ఏఐటీయూసీ నాయకులు ఎల్. ప్రకాష్, వై.వి. రావు, కందుకూరి రాజారత్నం, జీగురు రవీందర్, బి. అన్నారావు, శాంసన్ సాంబాశివరావు, డిటి రావు, మల్లేష్, ఐఎన్టియూసి నాయకులు బి. శంకర్ నాయక్, గడ్డం తిరుపతి యాదవ్, కొంగర రవీందర్, గునుగుంటి వెంకటస్వామి, సంపత్ రెడ్డి, సిఐటియూ నాయకులు వెంకన్న, ప్రవీణ్ కుమార్, నరసింహారావు,





టీబీజీకేఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, శ్రీనివాసరెడ్డి, వివిధ సంఘాలకు చెందిన నాయకులు హరిప్రసాద్, శ్రీనివాస్, మహేందర్, కుమారస్వామి, క్రిష్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడిఆశలైన నిరుపేదల కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్, జూలై 9,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులో బుధవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితిలో ఉన్నా ఆర్థిక సమస్యల సాకుతో సంక్షేమాన్ని వీడకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలన్నీ అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తంచేశారు. డబుల్ బెడ్ రూమ్ల పేరుతో ఆశలు అడియాశలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేసేలా నిరుపేదలందిరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, స్థలాలు లేని నిరుపేదలకు త్వరలోనే నివేశన స్థలాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. అనంతరం అల్గునూర్ కు చెందిన ఎనిమిది మంది మంజూరైన 2.28 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసి నూతన మహిళా భవన్, రూ.5 లక్షల నిధులతో పునర్నిర్మించిన ఖబరస్తాన్, మహాత్మానగర్ లో రూ.54.లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్



గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, కాల్వ స్వప్న మల్లేశం, అయితం లావణ్య మహేష్, పి.మహేష్, దాసం నాగేందర్, తొర్తి అరవింద్, కె.కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**రామగిరి, జూలై 09:-** మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.

బుధవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస హాస్పిటల్ వైద్యులు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకుంటూ జాగ్రత్తలు వహించాలని శ్రీనివాస హాస్పిటల్ వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని శ్రీనివాస హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ లు చంచు శ్రీధర్, శనిగరపు అరవింద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంధం ఆంజనేయులు, జర్నలిస్టులు పోతరాజు సమ్మయ్య, లక్కాకుల నాగరాజు, తగరం రాజు, జంజర్ల శంకర్, కర్రు శ్రీనివాస్, తాటి సమ్మయ్య గౌడ్, ఇసంపల్లి కొమురయ్య, మాచిడి జనార్ధన్, కొమరోజు శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**రామగిరి, జూలై 09:-** మంథని మున్సిపల్ కమిషనర్ వెంకన్నను మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు శాలువాతో సన్మానించి సత్కరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకన్నను కాంగ్రెస్ పార్టీ డివిజన్ సెల్ అధ్యక్షులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు భీముని లింగయ్య గౌడ్, వంగల తిరుమలేష్, బూడిద తిరుపతి, సిరికొండ నాగయ్య, పూసాల బాలాజీ, కొమురోజు వేణు, ములుగోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 15 నుండి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె



**ముత్తారం.జులై.09.:** ఆగస్టు 14 తేదీ లోపు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం చెల్లించని యెడల ఆగస్టు 15వ తేదీ నుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవో కార్యాలయం వద్ద అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేతనం పెంచుతామని మాట ఇచ్చి వేతనాలు పెంచట్లేదని అన్నారు. ప్రతి నెల బిల్లులు చెల్లించడం లేదని దీంతో ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రతి 5,6 నెలలకు ఒకసారి బిల్లులు చెల్లిస్తే విద్యార్థులకు భోజనం ఎలా అందిస్తామని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు కాలనీ కాంగ్రెస్ వాదుల కృతజ్ఞతలు



**యైటింక్లయిన్ కాలనీ. :** స్థానిక హనుమాన్ నగర్‌లో కొత్త రోడ్డు వేయించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ కు, బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చెడిపోయిన రోడ్డు వల్ల పదేళ్లుగా పడుతున్న అవస్థలను ఎన్నికలకు ముందు విన్నవించుకోగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంవత్సర కాలంలోపే కొత్త రోడ్డు వేయించారన్నారు. ఇందుకుగాను నాయకులు మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, జక్కుల దామోదర్, మార్కా రాజు, దేవనపల్లి చెక్రపాణి, అనుము రాములు, సారయ్య నాయక్, కిషన్ నాయక్, మహేష్, పరకాల ప్రశాంత్, అజయ్, మోత్కు అవినాష్, పూజారి రాకేష్, మారం కుమార్, దేవయ్య, రమేష్, వికాస్, స్థానిక కుటుంబాలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# సమ్మెలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు



**రామగిరి, , జూలై 09:-** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో వివిధ మండలాలలో స్వచ్ఛందంగా సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేసినందుకు భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో స్వామి మాట్లాడుతూ.. 1996 చట్టం పూర్తిస్థాయిలో అమలు చేసి సంక్షేమ పథకాలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల కోసం సెస్ ద్వారా వసూలు చేసిన నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సెస్ వసూలు చేయాలని సాంఘిక భద్రత కోడ్ లో చెబుతున్నప్పటికీ సెస్ ద్వారా సమకూరే నిధులను ఎలా నిర్వహిస్తారో పేర్కొనలేదన్నారు. ఈఎస్ఐ, సౌకర్యంతో ఆరోగ్య పథకాలు అమలు చేయాలని, కార్మికులకు 10 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని అన్నారు. పనిముట్లు కొనేందుకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. కొత్తగా తెచ్చిన సాంఘిక భద్రతా కోడ్ లో భద్రత కరువై కార్మికుల హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం జై కార్మిక జై జై భవన నిర్మాణ కార్మిక అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# సింగరేణి కార్మిక వర్గానికి "ఇఫ్టు" విప్లవజేజేలు



**యైటింక్లయిన్ కాలనీ. :** సింగరేణిలో బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన ఏరియా కార్మిక వర్గానికి సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్ విప్లవజేజే లు తెలిపారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉదయం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ సమ్మెతో నైనా గుణపాఠం తెచ్చుకోవాలని, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. సమ్మెలో సంపూర్ణంగా పాల్గొన్న ఏరియా కార్మిక వర్గానికి ఇఫ్టు పక్షాన ఆయన విప్లవ అభివందనాలు తెలియజేశారు. సింగరేణి కార్మిక వర్గానికి మద్దతుగా చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల సంఘం సభ్యులు బుచ్చమ్మ, ఆర్. లక్ష్మి, ఎం. రమా, దుర్గం పోచం, ఎన్. లక్ష్మి, కవిత, మంజుల, భవాని, సిహెచ్. శంకర్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14వ తేదీన ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోఅప్రెంటిసిషిప్ మేళ

**భూపాలపల్లి, జూలై - 9:** భూపాలపల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 14వ తేదీ న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీసిషిప్ మేళ జరగనుందని ప్రిన్సిపల్ ఎల్ జూమ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేళాకు ఐటిఐ ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనే పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అప్రెంటిసి షిప్ చేయుటకు అవకాశం ఉంటుందని, ఈ అప్రెంటిసిషిప్ మేళకు హైదరాబాద్ కు చెందిన కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**కాటారం జులై 9, ( హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లిలోని బొగిరి గంగు మల్లక్క మృతి చెందగా వారి కుటుంబ సభ్యులని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు, మరియు పరికిపల్లి గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న కుమ్మరి సారయ్య కాటారంలో అనారోగ్యం తో బాధపడుతున్న ముసపురి ఐలయ్య, పాడి రాజబాపు, అంకుషాపూర్ గ్రామంలో సోదరీ మల్లయ్య అనారోగ్యం తో బాధపడుతుండగా వారిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు, వారి వెంట బిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, కాటారం మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్, పంతకాని సడవలి, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్రచారి, ముల్కలపల్లి శ్రీలక్ష్మి చౌదరి, ఉప్పు సంతోష్, తొంబర్ల రమణ ,రత్న రమేష్ రెడ్డి కొండపర్తి రవి గుండ్లపల్లి అశోక్ మానేం రాజబాపు, ముంత బాపు, దుర్గం రాజేష్, కొండా తిరుపతి, కూర దేవేందర్, కాసార్ల మల్లేష్, సోదరి దుర్గయ్య, ఆడెపు రమేష్, కొమ్మ దేవేందర్, మోత్కూ రమేష్, అయిలి లడ్డు, ముక్కెర సంపత్, కటుకు శ్రీనివాస్, పెద్ది లక్మయ్య, తాటి రాజకుమార్, అజిమిరా దేవనాయక్, బోగిరి శివాజీ, ఊడే దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్‌కి అతి ఉత్కృష్ట సేవా పథకం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 09( హైదరాబాద్ న్యూస్):** గత 34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. పోలీసు శాఖలో 1991లో ఎస్సై గా ఎంపికయిన నరేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసీపీ గా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అడిషనల్. డీసీపీగా విధులు నిర్వర్తించారు, తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్థవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయడంతో నరేష్ కుమార్ ని ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేసింది. ఇంతకు ముందు నరేష్ కుమార్ సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాలంటరీ మెడల్ ను అందుకున్నారు. తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ని జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అభినందించారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 09( హైదరాబాద్ న్యూస్):** ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా బుధవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సెగ్గం శిరీష, ఎర్రన్న కళాకారుల బృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత ద్వారా గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలు, మహిళల ఆర్థికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

## డైరెక్టర్( పా) ను మర్యాద పూర్వకంగా కలిసిన జియంలు

**రామగిరి, , జూలై 09:-** సింగరేణి సంస్థ నూతన డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్)గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా రామగుండం రీజియన్ కు విచ్చేసిన గౌతమ్ పొట్రు,ఐ.ఎ.ఎస్ ను బుధవారం రామగుండంలోని ఇల్లందు క్లబ్ నందు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు సంబంధించిన వివరాలు, ఏరియాలో నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

● జూలై 7 నుంచి జూలై 18 వరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల నిర్వహణ ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో శివ శక్తి సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటి మంది కో మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆశయాలతో ప్రభుత్వం స శక్తి సంఘాల మహిళల అభ్యున్నతి కోసం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలోని 9 మండలాల్లో స్వశక్తి మహిళ సంఘాల చే తొమ్మిది బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీ కు అద్దె పెట్టడం జరిగిందని, ఇటీవలే మొదటి నెల ప్రతి మండలానికి 70 వేల రూపాయల అద్దె జమ కావడం జరిగిందని అన్నారు.మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా జూలై 10, 11 తేదీలలో రండమ్మ సంఘంలో చేరుదాం అనే నినాదంతో సంఘంలో లేని వారికి ఆహ్వానించాలని అన్నారు. జులై 12,13 తేదీలలో తల్లి బిడ్డల ఆరోగ్యం మనందరి బాధ్యత నినాదంతో గ్రామాలలోని గర్భిణీలను, బాలింతలను, దీర్ఘకాలికంగా అనారోగ్యం గురైన మహిళలను గుర్తించి ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు . జూలై 14,15 తేదీలలో అమ్మకు అక్షర వందనం కార్యక్రమం కింద గ్రామాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారికి అక్షరాభ్యాసం చేపించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10వ తరగతి, ఇంటర్ లో అడ్మిషన్ ఇప్పించాలని, 18 సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల్ని గుర్తించే భవిత కేంద్రాలలో చేర్పించాలని, బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.జూలై 16 17 తేదీలలో జీవనోపాదులు- ఆర్థిక కూర్పు కార్యక్రమం క్రింద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా అవగాహన కల్పించి, ప్రతి మహిళ పిఎంజేజేబివై, పీఎంజేబివై లో చేరేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఎవరు మైక్రో ఫైనాన్స్ నుంచి రుణాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, ప్రస్తుత జీవనోపాధిని పెంపొందించుకొని సుస్థిర ఆదాయం పొందేల ప్రోత్సహించాలని, కుటుంబ ఆదాయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యాపారాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. జూలై 18న వనలక్ష్మి వ్రతం - ఆటో పాటల పోటీలు కార్యక్రమం కింద మహిళా శక్తి కార్యక్రమం చివరి రోజున వరలక్ష్మి వ్రతం లాగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, స్వశక్తి మహిళా సంఘం సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులందరి పేర్లతో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని, పెద్ద ఎత్తున ప్రసక్తి మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కాంటాక్ట్ కార్మికులు



**రామగిరి జూలై 09:-** దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికుల కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న ధన్యవాదములు తెలిపారు.ఆర్జి-త్రీ డివిజన్ లో జరిగిన సమ్మె సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 29 కుదిస్తూ నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా వారి శ్రమను అమ్మ చూస్తుందని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల కు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఉద్యోగస్తులు రైతులు తమ నిరసన తెలియజేయడం జరిగిందనీ ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఇలాంటి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చట్టాలను అమలుకు పూనుకుంటే భవిష్యత్తులో కార్మిక వర్గం తిరుగుబాటు మరో రూపంలో ఉంటుందని హెచ్చరించారు. అదే విధంగా ఈ సమ్మె సందర్భంగా ఆర్జీ-త్రీలో పూర్తిస్థాయిలో సమ్మె విజయవంతం చేసిన కార్మిక వర్గానికి మరో మారు ఐఎఫ్టీయూ విప్లవ జేజేలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్. ఐ ఎఫ్ టి యు నాయకులు ఆర్ మోహన్, కే మోహన్, రవి, శ్రీనివాస్, సత్తయ్య, రాజశేఖర్, పి లక్ష్మి, ఈ లక్ష్మి ,భూలక్ష్మి, తారమ్మ, రాజమ్మ, కనకలక్ష్మి, రాధా, రజిత ,సావిత్రి ,అరుణ, భాగ్య, వసంత, తిరుమల, విజయలక్ష్మి ,పద్మ ,సర్వజన. తదితరులు పాల్గొన్నారు.

## 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలుగా మార్పు చేసి 29 కార్మిక చట్టాలను 4 కోడ్స్‌లను తీసుకొచ్చి!

**భూపాలపల్లి, జూలై - 9:** భూపాలపల్లి పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారనీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారి వర్గమైన కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుకునేందుకు వీలుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూనే దేశంలో అమలవుతున్నటువంటి 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలుగా మార్చి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి ఈ నాలుగు లేబర్ కోడ్స్ లో పని భద్రత లేకపోవడం ట్రేడ్ యూనియన్లు పెట్టుకునేటువంటి స్వేచ్ఛ లేకపోవడం వారానికి 70 గంటల పని విధానం తీసుకురావడం కార్మికుల కోరికలు డిమాండ్లు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా అమలుపరచుకునే విధానానికి స్వస్తి పలికి నాలుగు లేబర్ కోడ్స్ కు కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారి వర్గానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధానానికి వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం మోడీ ప్రభుత్వానికి హెచ్చరికగా ఈ సమ్మెను చేపట్టిందన్నారు. ఈ సమ్మె ద్వారా కార్మిక వర్గ హెచ్చరికను మోడీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా మరింత పదునుగా ఈ బ్రిటిష్ కాలం నాటి నాల్ల చట్టాలను అమలుపరిచినట్లయితే రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని గట్టయ్య ఎచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, రాళ్ల బండి బాబు, జయశంకర్, 'ఎండి సాజిద్, కే మదూకర్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.




## రసమయి నోరు అదుపులో పెట్టుకో: ఇట్లు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ



**ఇల్లంతకుంట, జూలై 9,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చలో బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించడంపై బుదవారం కాంగ్రెస్ మండలాద్యక్షుడు కోమటిరెడ్డి భాస్కం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకుడు ఎం. రాజు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు ప్రారంభించక మందే కమిషన్ లు తీసుకున్న రసమయి మొసలి కన్నీరు కారుస్తున్నాడని ఆరోపిస్తూ గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకులతో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కను ఎమ్మెల్యే కవ్వంపల్లి కలిసి హామీ తీసుకోవడంతోనే డబుల్ రోడ్డు పనులు మొదలయ్యాయని, ఎమ్మెల్యే కవ్వంపల్లిపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని రసమయిని హెచ్చరించారు.అనంతరం రసమయి చలో బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించడాన్ని నిరసనగా కాంగ్రెస్ నాయకులు రాసలీలల రసమయి పేరుతో పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, సీనియర్ నాయకులు గొడుగు నర్సయ్య, నవీన్ రెడ్డి, ఎలుక స్వామి, కూనబోయిన బాలరాజు, ఒగ్గు రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్, శ్రీనివాస్, అనిల్, విజయ్, యువజన కాంగ్రెస్ నాయకులు నిఖిల్, శివరాం, నాగరాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్

# అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్

### రెండో స్థానంలో జో రూట్
### టాప్ 10లోకి దూసుకొచ్చిన గిల్
### ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్ విడుదల



భారత్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 158 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న సహచరుడు జో రూట్‌ను వెనక్కి నెట్టేశాడు. హ్యారీ బ్రూక్ 886 పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇద్దరి మధ్య 18 పాయింట్ల తేడా ఉంది. బ్రూక్ ర్యాంక్ పెరుగుదలకు ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో బాగా తోడ్పడింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో 99 పరుగులు చేశాడు. తర్వాత ఎడ్జ్‌బాస్టన్ ఇన్నింగ్స్ అతనికి మంచి ప్రశంసలు లభించాయి. రెండో టెస్టులో రూట్ విఫలమవ్వడంతో బ్రూక్‌కు మంచి ఛాన్స్ లభించింది. హ్యారీ బ్రూక్ 2022 నుంచి టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. తన కెరీర్ ప్రారంభంలోనే ఈ స్థానాన్ని సాధించాడు. బ్రూక్ ఇప్పటివరకు 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో 45 ఇన్నింగ్స్‌లలో 2619 పరుగులు చేశాడు. బ్రూక్ టెస్ట్‌లో 59.5 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఈ ఆటగాడు తన మూడు సంవత్సరాల కెరీర్‌లో 317 పరుగుల అత్యధిక స్కోరును సాధించాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ 867 పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారతీయ యశస్వి జైశ్వాల్ 858 పాయింట్లతో నాల్గో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ స్మిత్ 813 పాయింట్లతో ఐదో స్థానాన్ని నిలుపుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతని ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్ గణనీయంగా పెరిగింది. రెండు మ్యాచ్‌ల్లో అతని స్థిరమైన ప్రదర్శనతో 807 పాయింట్లతో 15 స్థానాలు ఎగబాకాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అతని అద్భుతమైన సెంచరీలు ఈ పెరుగుదలలో కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్?లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్?తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్?లోకి దూసుకెళ్లాడు. రూట్?ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా 790 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఒక స్థానం దిగజారి బావుమాతో కలిసి ఏడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 781 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ యువ వికెట్ కీపర్-బ్యాటర్ స్మిత్ టాప్ 10లోకి ప్రవేశించాడు. అద్భుతమైన ప్రదర్శనతో స్మిత్ 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 753 రేటింగ్‌తో 10వ స్థానంలోకి చేరారు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే ఇంగ్లాండ్ 276 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయం పరుగులపరంగా టీమిండియా అతిపెద్ద విదేశీ విజయంగా నిలిచింది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 269, 161 పరుగులు చేశారు. భారత జట్టు భారీ స్కోరు చేయడంలో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించారు. ఇదే ఊపుతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ ఉత్కంఠభరితమైన పోటీగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి.



## హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ అరెస్ట్

### ఫ్రాంచైజీని బెదిరించారని ఆరోపణలు..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావును తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వివాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రావుతో పాటు హెచ్‌సీఏకు చెందిన ఆరుగురు సభ్యులను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీని జగన్‌మోహన్ రావు బెదిరించారనే విజిలెన్స్ సిఫార్స్ మేరకు సీఐడీ చర్యలు తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వ్యవహారంలో ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్, హెచ్‌సీఏ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ లేఖ రాయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రభుత్వం.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌పై వచ్చిన అభియోగాలు వాస్తవమేనని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక నేపథ్యంలో తెలంగాణ సీఐడీ చర్యలు చేపట్టింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో హెచ్‌సీఏకు కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతీ ఏడాది కాంప్లిమెంటరీ పాసుల కింద ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏకు 10 శాతం టికెట్లు ఇస్తోంది. అయితే మరో 20 శాతం టికెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు దిగాడని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆరోపించింది. 10 శాతం టికెట్లు తనకు వ్యక్తిగతంగా ఇవ్వాలని జగన్‌మోహన్ రావు డిమాండ్ చేసాడని, ఇబ్బందులకు గురి చేశాడని హెచ్‌సీఏకు రాసిన లేఖలో పేర్కొంది. ఈ లేఖ లీక్ కావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ కార్పొరేట్ బాక్స్‌కు తాళాలు కూడా వేయించారని, ఈ ఘటన తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఇలా చేస్తే హైదరాబాద్ విడిపోతామని ఆ లేఖలో సన్‌రైజర్స్ హెచ్చరించింది.

## అప్పు చెల్లించమంటే కేసు పెట్టింది

### లైంగిక ఆరోపణలపై యష్ దయాళ్ వివరణ

తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) పేసర్ యష్ దయాళ్ ఖండించాడు. ఈ ఆరోపణలన్నీ అసత్యమని తెలిపాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పరిచియమైన సదరు యువతి తన దగ్గర లక్షల్లో అప్పు తీసుకుందని, తిరిగి చెల్లించమంటే అసత్య ఆరోపణలతో కేసు పెట్టిందన్నాడు. తన ఐఫోన్‌తో పాటు ల్యాప్ కూడా దొంగలించిందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులకు యష్ దయాళ్ ఫిర్యాదు చేశాడు. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని ఉజ్వల సింగ్ అనే యువతి ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. శారీరకంగా, మానసికంగా తనను వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. గత ఐదేళ్లుగా తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని, పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చే సరికి ముఖం చాటేసాడని తెలిపింది. ఇతర అమ్మాయిలతో కూడా యష్ దయాళ్ సంబంధాలు పెట్టుకున్నాడని ఆరోపించింది. యష్ దయాళ్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్స్, ఫోటోలు, వీడియో కాల్ రికార్డ్స్ వంటి పక్కా ఆధారాలు ఉన్నాయని కూడా వెల్లడించింది. రిలేషన్‌లో ఉన్న సమయంలో డబ్బులు తీసుకున్నట్లు కూడా పేర్కొంది. ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, దాంతోనే ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. సదరు యువతి ఫిర్యాదుపై స్పందించిన సీఎంవో.. పూర్తి విచారణ జరిపి జూలై 21లోపు నివేదికను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. సీఎంఓ ఆదేశాలతో ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) సెక్షన్ 69 కింద యష్ దయాళ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. అయితే సదరు యువతే తనకు భారీ మొత్తంలో డబ్బులు ఇవ్వాలని యష్ దయాల్ పోలీసులను ఆశ్రయించాడు. తన ఐఫోన్, ల్యాప్ టాప్ దొంగలించిందని ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. '2021లో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆ అమ్మాయి పరిచయమైంది. అప్పట్నుంచి ఇద్దరం మాట్లాడుకుంటున్నా. ఈ క్రమంలో నా నుంచి తన కుటుంబ సభ్యుల చికిత్స పేరుతో రూ. లక్షల సొమ్మును అప్పుగా తీసుకుంది. తిరిగి చెల్లిస్తానని చెప్పినా ఇప్పటి వరకు ఇవ్వలేదు. షాపింగ్ కోసమూ నా దగ్గర అప్పు చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలన్నీ నా దగ్గర ఉన్నాయి. ఆమెతో పాటు ఆమె కుటుంబానికి చెందిన ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నా. మరికొందరి ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానం ఉంది.'అని యష్ దయాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సదరు యువతి పెట్టిన కేసును లీగల్‌గా ఎదుర్కొంటానని చెప్పాడు.



## గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్

### విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు

టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్'అని నవ్వులు పూయించాడు. ప్రస్తుతం కోహ్లీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటకు ముందు ఆకస్మాత్తుగా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారం వ్యవధిలోనే కోహ్లీ తన నిర్ణయాన్ని ప్రకటించడంతో అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. కోహ్లీ లేని లోటును గిల్ తన బ్యాటింగ్‌తో భర్తీ చేశాడు. దాంతో తొలి టెస్ట్‌లో ఓడిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్నందుకుంది. తాజాగా టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ ఫౌండేషన్ యూవీకెన్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి విరాట్ కోహ్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అతనితో పాటు ఈ కార్యక్రమానికి క్రిస్ గేల్, ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఆటగాళ్లు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, దిగ్గజ ఆటగాళ్లు రవి శాస్త్రి, సచిన్ టెండూల్కర్, కెవిన్ పీటర్సన్, బ్రియన్ లారా, ఆశిష్ నెహ్రాలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోస్ట్ గౌరవ్ కపూర్.. విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. మైదానంలో విరాట్ కోహ్లీని ప్రతీ ఒక్కరు మిస్సవుతున్నారని, రిటైర్మెంట్ ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు. అందుకు కోహ్లీ సరదా వ్యాఖ్యలతో నవ్వులు పూయించాడు. 'రెండు రోజుల క్రితమే నా గడ్డానికి కలర్ వేసుకున్నాను. ఇంకేం ఆడమంటావ్. ప్రతీ నాలుగు రోజులకు ఒకసారి గెడ్డానికి రంగు వేసుకోవాల్సి వచ్చిందంటే.. ఆటకు వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం' అని నవ్వుతూ బదులిచ్చాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ.. రవి శాస్త్రికి ధన్యావాదాలు తెలిపాడు. తన టెస్ట్ కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనే లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో తాను సాధించిన ఘనతలను అందుకునేవాడిని కాదన్నాడు.'నిజాయితీగా చెప్పాలంటే.. రవి శాస్త్రి లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో నేను అందుకున్న ఘనతలు ఏవి సాధ్యమయ్యేవి కావు. మా ఇద్దరి మధ్య ఉన్న క్లారిటీని కనుగోవడం చాలా కష్టం. క్రికెటర్లు తమ కెరీర్‌లో ఎదగడానికి ఇలాంటి మద్దతు చాలా ముఖ్యం. నా కోసం ప్రెస్ కాన్ఫరెన్స్‌ల్లో విమర్శలు ఎదుర్కొన్నాడు. నా క్రికెట్ ప్రయాణంలో రవి శాస్త్రి కీలకమైన వ్యక్తి. ఆయన పట్ల నాకు ఎల్లప్పుడూ గౌరవం ఉంటుంది.'అని కోహ్లీ స్పష్టం చేశాడు. కెరీర్ ఆరంభంలో యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్‌లతో తనకు మంచి సంబంధం ఉండేదని గుర్తు చేసుకున్నాడు. 'మైదానం బయట, లోపల సీనియర్ ఆటగాళ్లతో నాకు మంచి రిలేషన్ ఉండేది. బెంగళూరులో జరిగిన నార్త్ జోన్ టోర్నీలో తొలిసారి నేను యువరాజ్ సింగ్‌ను కలిసాను. నేను భారత తరపున ఆడటం ప్రారంభించనప్పుడు భజ్జు పా, జహీర్ ఖాన్ నాకు అండగా నిలిచారు. ఆటగాడిగా ఎదిగేందుకు సాయపడ్డారు. డ్రెస్సింగ్ రూమ్‌లో నన్ను బాగా చూసుకున్నారు. మైదానం బయట కూడా చాలా సరదాగా ఉండేవారు. లైఫ్ స్టైల్ గురించి అవగాహన కల్పించారు. వారితో ఉన్న బంధాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను.

## మూడో టెస్ట్‌కు మార్పుతో బరిలోకి ఇంగ్లండ్!

### జోష్ టంగ్ స్థానంలో బరిలోకి జోఫ్రా ఆర్చర్

ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో రెండో టెస్ట్ ఓడిన ఇంగ్లండ్.. మరో మ్యాచ్‌కు సిద్దమైంది. గురువారం నుంచి లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో టెస్ట్‌లో టీమిండియాతో అమీతుమీ తేల్చుకోనుంది. విజయంతో ఈ సిరీస్‌ను ప్రారంభించిన ఇంగ్లండ్.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ఘోర పరాజయం చవిచూసింది. ఈ సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. దాంతో లార్డ్స్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టెస్ట్‌లో విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. ఈ క్రమంలోనే తమ తుది జట్టు ఒకే ఒక మార్పు చేసింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తుది జట్టులోకి వస్తున్నట్లు ప్రకటించింది. జోష్ టంగ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్ బరిలోకి దిగుతాడని పేర్కొంది. గస్ అట్కిన్సన్ రీఎంట్రీ ఇస్తాడని ప్రచారం జరిగినా.. అందులో వాస్తవం లేదని విషయం స్పష్టమైంది. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. సుమారు నాలుగేళ్ల తర్వాత జోఫ్రా ఆర్చర్ టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. అతను తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను 2021 ఫిబ్రవరిలో అహ్మదాబాద్ వేదికగా భారత్‌తో ఆడాడు. ఆ తర్వాత వరుస గాయాలతో సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమయ్యాడు. జోఫ్రా ఆర్చర్ రాకతో ఇంగ్లండ్ పేస్ బలం పెరగనుంది. తొలి రెండు టెస్ట్‌ల తరహాలోనే మ్యాచ్‌కు 24 గంటల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించడం గమనార్హం.

ఇంగ్లండ్ తుది జట్టు:
జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జెమీ స్మిత్(కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్.

# గిల్‌ను ఊరిస్తున్న పలు రికార్డులు



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్?లో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఈ పర్యటనలో పరుగుల వరద పారిస్తున్నాడు. తొలి టెస్టు టెస్టులో సెంచరీతో రాణించిన గిల్, ఎడ్జ్‌బాస్టన్ మ్యాచ్?లో ఏకంగా రెండు ఇన్నింగ్స్?ల్లో భారీ శతకాలతో అదరగొట్టాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ (263 పరుగులు) ఉంది. ఇక రానున్న మూడు టెస్టుల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే, గిల్ 95 ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. తొలి రెండు టెస్టుల్లోనే గిల్ 500 పరుగుల మార్క్ దాటేశాడు. నాలుగు ఇన్నింగ్స్?ల్లో 146.25 సగటుతో 585 రన్స్ చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉండడం విశేషం. దీంతో సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా టాప్?లో కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో గిల్ అరుదైన రికార్డ్ బ్రేక్ చేసి, చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఓ టెస్టు సిరీస్?లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్?పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్?మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సిరీస్?లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్?కు మంచి ఛాన్స్ ఉంది. మరో 390 పరుగులు సాధిస్తే, గిల్ బ్రాడ్?మన్ రికార్డ్ బ్రేక్ చేస్తాడు. అలాగే ఇంకో 425 రన్స్ స్కోర్ చేస్తే, టెస్టు సిరీస్?లో 1000 పరుగుల మార్క్ అందుకున్న తొలి బ్యాటర్?గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్?కు ఈ పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మరి రానున్న మూడు టెస్టుల్లో గిల్ ప్రదర్శన ఎలా ఉండనుందో చూడాలి! అలాగే టెస్టు సిరీస్?లో అత్యధిక సెంచరీలు బాదిన భారత బ్యాటర్?గానూ రికార్డ్ క్రియేట్ చేసే ఛాన్స్ గిల్ ముంగిట ఉంది. ఈ లిస్ట్?లో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ 4 సెంచరీలతో టాప్?లో ఉన్నాడు. గిల్ ఈ సిరీస్?లో ఇప్పటికే మూడు సెంచరీలు బాదేశాడు. ఇంకో రెండు శతకాలు నమోదు చేస్తే ఈ రికార్డు సైతం బ్రేక్ చేస్తాడు.

# విశ్వజ



## ఇవి తిందాం.. అవి మానేద్దాం!

వర్షాకాలంలో ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. అందుకే, ఈ సమయంలో ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే.. అనారోగ్యాల బారినపడే ప్రమాదం ఉంటుంది. అందుకే, ఈ వానల సీజన్‌లో ఏయే పదార్థాలు తినాలో.. వేటిని పక్కన పెట్టాలో నిపుణులు చెబుతున్న సూచనలు.. వర్షాకాలం.. వివిధ అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ సమయంలో జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. ముఖ్యంగా, కడుపు సమస్యలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఫుడ్ పాయిజనింగ్ వంటి సాధారణ సమస్యలు కనిపిస్తాయి. కాబట్టి, ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.

ఏమేమి తినొచ్చు.. వర్షాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. కాబట్టి, తేలికైన, సులభంగా జీర్ణమయ్యే తక్కువ వేయించిన ఆహారాన్ని తీసుకోవాలి. ఇక గోరువెచ్చని నీరు, అల్లం టీ, తులసి (పవిత్ర తులసి) కషాయం లాంటివి జీర్ణవ్యవస్థకు ఉపశమనం కలిగించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కాలానుగుణంగా దొరికే పండ్లు కూడా శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. పెరుగు, మజ్జిగ వంటి ప్రోబయోటిక్ ఆహారాలు.. పేగు ఆరోగ్యానికి మేలుచేసే బ్యాక్టీరియాను పెంచుతాయి. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన పాలు, తులసి, అల్లం, వెల్లుల్లి, ఉసిరి లాంటివాటిని విరివిగా తీసుకోవాలి.

వీటికి దూరం.. చాట్, పకోడా, పానీపూరి లాంటి స్ట్రీట్ ఫుడ్స్.. వర్షాకాలంలో బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లు పెంచే ప్రదేశాలుగా మారతాయి. కాబట్టి, వీటికి దూరం ఉంటేనే మంచిది. ఇక పకోడీలు, సమోసాలు, చిప్స్ వంటి వేయించిన ఆహారాలు.. ఎక్కువ కారంగా ఉండే పదార్థాలు జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇతర కాలాల్లో ఆరోగ్యానికి మేలుచేసే ఆకుకూరలు.. వర్షాకాలంలో అనారోగ్యానికి కారణం కావొచ్చు. పాలకూర, మెంతికూర వంటి ఆకుకూరల్లో సూక్ష్మక్రిములు, మట్టి కణాలు చేరే అవకాశం ఉంటుంది. వీటిని శుభ్రంగా కడిగి.. బాగా ఉడికించిన తర్వాతే తినాలి. పచ్చి కూరగాయలు, సలాడ్లను తగ్గించాలి. వర్షాకాలంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల చేపలు, రొయ్యలు లాంటివి త్వరగా పాడవుతాయి. వీటిని తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, వర్షాకాలంలో వీటిని దూరం పెట్టాలి.

# పొద్దునే ప్రొటీన్ ఫుడ్



పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బొహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం. శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా
ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి. ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి.. రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రాజ్మా పరాఠా, కప్పు పెరుగు.. మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి. సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్.. సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్
ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. మొలక పెసర్లు ఓట్స్ చీలా ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.

## చియా సీడ్స్ తీసుకున్న ఆ తరువాత ఆ పని చేయకపోతే కష్టం



ప్రస్తుతం చియా సీడ్స్ చాలామంది ఆహారంలో ఒక భాగంగా మారాయి. పోషకాల విషయంలో వీటిని సూపర్ ఫుడ్ గా చెప్పుకోవచ్చు. చాలా సులభంగా ఎలాంటి ఆహారంలోనైనా కలుపుకోవచ్చు. గ్రానోలా, స్మూతీస్, పుడ్డింగ్, సలాడ్ డ్రెస్సింగ్, మఫిన్స్, చియా వాటర్ వంటి వాటిలో కూడా వీటిని ఉపయోగించవచ్చు. చియా గింజలను ప్రతిరోజూ తినడం మంచిదేనా? అనే విషయంపై డైటీషియన్లు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. చియా గింజలు అంటే ఏమిటి? చియా సీడ్స్.. ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాలలో పెరిగే చియా మొక్క నుండి వస్తాయి. చియా సీడ్స్ నీటిని పీల్చుకుని వాటి పరిమాణం కంటే 10 నుండి 12 రెట్లు ఎక్కువగా వ్యాకోచిస్తాయి. వీటి ప్రత్యేకత ఇదే. నీటిలో కరిగే ఫైబర్ అధికంగా ఉండటం వల్లే ఈ సీడ్స్ ఇలా వ్యాకోచిస్తాయి. "వాడిన నూనెను మళ్ళీ వాడుతున్నారా? అయితే హాస్పిటల్ లో బెడ్ కన్ఫర్మ్!" అందుకే చియా సీడ్స్ మొక్కల ఆధారిత లేదా పాల పదార్థాలను చిక్కగా చేసి క్రీమీ పుడ్డింగ్‌గా మారుస్తాయి. చియా సీడ్స్ లలోని ఫైబర్ కారణంగానే ఇవి బరువు తగ్గడానికి, మలబద్ధకం నివారణకు సహాయపడతాయి. చియా గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? చియా గింజల్లో అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ప్రతి పోషకం దాని స్వంత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చియా గింజలను ప్రతిరోజూ తినడం సురక్షితమేనా? చియా గింజలను ప్రతిరోజు తినడం సురక్షితమే అయినప్పటికీ, వాటిని తిన్నప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. "ఫైబర్ సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే, కానీ ఎక్కువ ఫైబర్ తింటే కొన్నిసార్లు సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి" అని డాక్టర్ బియాస్ హెచ్చరించారు.

## వెనిగర్‌ని వాడేద్దాం

మార్కెట్‌లో దొరికే కూరగాయలు, ఆకుకూరలపై క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎంత శుభ్రం చేసినా.. కొన్నిసార్లు అలాగే ఉండిపోతుంటాయి. అలాంటప్పుడు.. వెనిగర్ కలిపిన నీటితో కూరగాయలు, ఆకుకూరలను శుభ్రం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. కొత్తిమీర, పుదీనాను వెనిగర్ కలిపిన నీటిలో నానబెడితే.. ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. వంటలకు పులుపు కావాలంటే.. కొద్దిగా వెనిగర్‌ను వాడుకోవచ్చు. దీనివల్ల వంట రుచి తగ్గకుండా ఉంటుంది. ముఖ్యంగా సలాడ్లు, గ్రేవీ వంటకాల్లో వెనిగర్ బాగా ఉపయోగపడుతుంది. మాంసం మెత్తగా ఉడకాలంటే.. వెనిగర్‌ను వాడాల్సిందే. మాంసానికి కొద్దిగా వెనిగర్ రాయడం వల్ల ముక్కలు మెత్తబడుతాయి. త్వరగా ఉడుకుతాయి. అంతేకాదు.. మాంసంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, కొవ్వును తొలగించడంలోనూ వెనిగర్ సాయపడుతుంది. వెనిగర్‌తో మాంసం రుచి కూడా పెరుగుతుంది. కేవలం వంటలకు మాత్రమే కాదు.. వంటింటిని శుభ్రం చేయడంలోనూ వెనిగర్ ముందుంటుంది. కూరగాయలు తరిగే బోర్డ్, స్టీల్ పాత్రలు, గాజు వస్తువుల మీది మరకలు, దుమ్ము, నూనె జిడ్డును తొలగించడంలో వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. నీటిలో కొద్దిగా వెనిగర్ కలిపి.. ఆయా వస్తువులను తుడిస్తే తళతళా మెరిసిపోతాయి. వెనిగర్‌ను సరిగ్గా వాడితే.. వంట పనులు వేగంగా పూర్తవుతాయి.



# మార్కెట్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 176 పాయింట్లు డౌన్..

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25,500 పాయింట్ల దిగువకు చేరింది. గ్లోబల్ మార్కెట్‌లోని మిశ్రమ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లు ఉదయం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. పొద్దంతా మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరి సెషన్‌లో అమ్మకాలతో మార్కెట్లు మరింత పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,625.89 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,382.28 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 83,781.36 పాయింట్లకు చేరింది. చివరకు 176.43 పాయింట్లు తగ్గి 83,536.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 46.40 పాయింట్లు తగ్గి.. 25,476.10 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,973 షేర్లు లాభపడగా.. 1,888 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా ఉన్నాయి. అయితే, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోల్ ఇండియా లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్ సూచీలు ఒక్కొక్కటి 1.4 శాతం.. మీడియా, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం, ఎఫ్ఎంసీజీ, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.3నుంచి 0.8 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది.



## 5 బ్యాంకులు ప్రైవేటీకరణ.. వాటాల విక్రయానికి రంగంలోకి కేంద్రం

బీవోఎం, ఐవోబీ, యూకో తదితర సంస్థలే గురి



న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య క్రమేణా తగ్గిపోతున్నది. కుదిరితే వాటాల విక్రయాలు, కాకపోతే విలీనాలు. ఇదీ.. గత 11 ఏండ్లుగా సాగుతున్న తంతు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరో 5 సర్కారీ బ్యాంకుల్లో వాటాల విక్రయానికి కేంద్రం సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగానే మంగళవారం ఈ లావాదేవీల కోసం సాంకేతిక, న్యాయపరమైన సలహాదారులను నియమించేందుకు అంతర్గత మంత్రుల బృందం కూడా సమావేశమైనట్టు సమాచారం. ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి, పెట్టుబడులు-ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కార్యదర్శి తదితరులు ఇందులో పాల్గొన్నట్టు తెలుస్తున్నది. దీంతో ఇక క్షేత్రస్థాయిలో పని మొదలుకానుండగా.. వీలైనంత త్వరలోనే సదరు బ్యాంకుల్లో సర్కారీ వాటాలు తగ్గిపోనున్నాయి. అయితే ఆయా బ్యాంకుల్లో కేంద్రం 20 శాతం వరకు వాటాలను అమ్మకానికి పెట్టే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది. ఈ బ్యాంకుల్లోనే.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం), ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐవోబీ), యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుల్లో వాటాల అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ), ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతుల ద్వారా వాటాలను ప్రభుత్వం విక్రయానికి పెట్టబోతున్నదని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. లావాదేవీల నిర్వహణకు మర్చంట్ బ్యాంకర్ల నియామకం జరిగితే.. నిధుల సమీకరణ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని పేర్కొంటున్నాయి. వాటాల విలువ, ఎంత వాటా అమ్మేయాలి? కావాల్సిన పత్రాలు, వాటి ద్వారా అనుమతులు తీసుకోవడం ఇవన్నీ చకచకా జరిగిపోనున్నాయి. అన్నీ కుదిరితే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26), లేకుంటే ఎలాగైనా వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) వాటాల అమ్మకాలు కచ్చితంగా ఉంటాయని ప్రభుత్వ ఉన్నత వర్గాల ద్వారా తెలియవస్తున్నది. కాగా, రూ.2,000 కోట్లకు దిగువన ఉండే లావాదేవీలకు కొందరు మర్చంట్ బ్యాంకర్లు, ఆపై విలువైన లావాదేవీలకు మరికొందరిని నియమించవచ్చని అంచనా. ఆ రెండే.. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలను ప్రైవేటీకరించాలని మోదీ సర్కారు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తున్నది. 2021-22 కేంద్ర బడ్జెట్‌లోనే ఇందుకు ప్రణాళికల్ని కూడా పెట్టింది. కానీ ఇప్పటిదాకా అది కుదరలేదు. దీంతో త్వరలో రాబోయే వాటాల ఉపసంహరణలో ముందుగా ఈ రెండింటినే ప్రైవేటీకరణ దిశగా ముందుకు జరుపాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నట్టు చెప్తున్నారు. ఇప్పటికే ఐడీబీఐ బ్యాంక్‌ను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తుండగా, ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ ద్వారా కేంద్రం పావులు కదుపుతున్న సంగతి విదితమే. బ్యాంక్‌లో ఎల్ఐసీతో ప్రభుత్వ వాటాను కొనిపించినది తెలిసిందే. ఈ క్రమంలో ఆ వాటాలను అమ్మేందుకు తీవ్రంగా కసరత్తులు చేస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. ఇక అంతకు ముందు ఆయా ప్రభుత్వ బ్యాంకులను ఎస్బీఐ, మరికొన్నింటిలో విలీనం చేసినదీ విదితమే.

## టాప్‌గేర్‌లో ఈవీల విక్రయాలు.. జూన్‌లో 28 శాతం వృద్ధి : ఫాడా వెల్లడి

ముంబై : దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన వాహనాలతో పోలిస్తే 28.60 శాతం అధికమని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ (ఫాడా) తాజాగా వెల్లడించింది. ఈ-ప్యాసింజర్ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన అమ్మకాలు 7,323 యూనిట్ల నుంచి 13,178 యూనిట్లకు చేరుకున్నాయి. మొత్తం వాహన విక్రయాల్లో ప్యాసింజర్ వాహనాల వాటా 4.4 శాతానికి ఎగబాకింది. అలాగే 60, 550 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనాలు కాగా, 1,05,355 యూనిట్ల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కమర్షియల్ వాహనాలు ఏడాది ప్రాతిపదికన రెండింతలు పెరిగి 1,146 యూనిట్లకు చేరుకున్నాయి. పెట్రోల్ ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో వాహన కొనుగోలుదారులు ఈవీలపై ఆసక్తి చూపుతున్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక స్కీంలు కూడా ఆకట్టుకుంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. చార్జింగ్ స్టేషన్లు అత్యధికంగా ఏర్పాటుకావడంతో చార్జింగ్ ఇబ్బందులు కూడా లేకుండా పోయాయన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట

## పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం

## కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు




విజయవాడ,జూలై9 : కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు. కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కుల పై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు- చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహిహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు.

# కార్పోరేట్ కంపెనీలకు దాసోహం

## మోడీ తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం

చీరాల,జూలై9 : కార్మికులను బానిసలుగా మార్చి వారి హక్కులను హరించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ చట్టాలను అమల్లోకి తీసుకు వస్తున్నాయని, వీటిని కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించి అడ్డుకోవాలని ఏపీ ఐ ఎల్ టి డి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కులను కాపాడాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చేపట్టిన ఏపీ ఫెడరేషన్ సిఐటియు, టి ఎన్ టి యు సి, ఐఎన్ టియుసి, వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు ఐక్యంగా స్వచ్ఛందంగా కలసి సమ్మెలో పాల్గొని చీరాల ఐటిసి వద్ద చేపట్టిన సమ్మెను విజయవంతం చేశారు. కార్మికులు సమ్మె ప్రభావంతో చీరాలలో ఐటిసి కంపెనీ మూతపడింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజూందర్ లు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోర్సు అమల్లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుంది అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను హరించి వాటిని నాలుగు చట్టాలుగా మార్చారు అన్నారు. యజమానులకు లాభాలు కలిగించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తీసుకువస్తుందని ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలన్నారు. వంద సంవత్సరాల క్రితం కార్మిక సంఘాలు లేకపోయినప్పటికీ సమ్మె హక్కుతోపాటు- ఎనిమిది గంటల పని దినం సాధించగలిగాం అని అయితే నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అని అన్నారు. ఈ కోడ్ల అమలుతో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కోల్పోతారు అన్నారు. స్వాతంత్ర్యం రాకముందే కార్మికులు విదేశీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేశారు అన్నారు. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు.కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. అనంతరం ఐటిసి వద్ద కార్మికులు ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వసంతరావు, ఏపీ ఫెడరేషన్ సిఐటియు,టిఎన్ టియుసి,ఐఎన్ టియుసి,వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసం

## త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలి

## పునరావాసంపై అధికారులతో స్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష

విజయవాడ,జూలై9 : పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ విజయవాడ తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరావాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీల పునరావాస పనులు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్స్ తో పాటు- కుట్టు- పనిలో శిక్షణ ఆందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్ట పరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు- చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటు-ందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ- డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.



# విశాఖలో అఖిలపక్ష కార్మిక సంఘాల భారీ ప్రదర్శన

## కార్మికులకు నష్టం చేసేలా మోడీ విధానాలు

విశాఖపట్టణం : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా విశాఖ నగరంలో అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. దొండపర్తి డిఆర్ఎం కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ, సంఘం, శరత్ జంక్షన్, గురజాడ జంక్షన్, ఆసీలు మెట్ట జంక్షన్ మీదుగా సాగి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు చేరింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, అఖిలపక్ష కార్మిక సంఘాల జెఏసి చైర్మన్ ఎం.జగ్గు నాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె. ఎస్.వి కుమార్, ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ లు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం. మన్మధరావు,ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుతరావు, సిఐఫ్ టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్. కనకారావు, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు,ఎపిఐఫ్ టియు జిల్లా కార్యదర్శి కె. దేవా, ఎఫిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి.నారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంభిస్తుందని, సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని ఆరోపించారు. అందులో భాగంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులకు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టు-కునే హక్కు, జీతభత్యాలు బేరం ఆడుకునే ప్రాథమికమైన హక్కులు కోల్పోతారని చెప్పారు.అందుకే ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ సమ్మె జరుగుతుందన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవలసిన సమయం వచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే మోడీ వంటి ప్రభుత్వం రాలేదని ఆరోపించారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్,ఆటో వర్కర్స్, ఆశా, అంగన్వాడి, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం తదితర సంఘాల కార్మికులు, ముఖ్యంగా మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం

**నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ**

**హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ**

**మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ**

**ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల**

**ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



అమరావతి,జూలై9 : ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్ట్యాక్స్ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సీడీసీ) నుంచి ఏపీ మార్క్ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ది చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం

## భగ్గుమన్న కార్మిక సంఘాలు

కర్నూలు,జూలై9 : పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అంటూ కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఎర్రజెండాల చేతబూని నిర్వహించిన ప్రదర్శన ఆదోని వీధులు ఎరుపెక్కాయి. పట్టణంలోని అనంత మంగళం స్వామి ఆలయం నుండి సిఐటియుసి, ఏఐటీ-యూసీ, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సాగిన ర్యాలీలో మా కోరికలు న్యాయమైన అంటూ అంగన్వాడీలు ఆశ వర్కర్లు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు ఐఎఫ్టియు నాయకులు మల్లికార్జున మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ-కరణ చేయడం వల్ల ఉద్యోగులు నష్టపోతారన్నారు స్కీం లో పనిచేసే కార్మికులకు గుర్తించి కలిసి వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వరదనీటి ఉపయోగం కోసమే పట్టిసీమ

## వృధా గోదావరి జలాల వినియోగంతో సస్యశ్యామలం

## గోదావరి సంగమం వద్ద జలహారతి ఇచ్చిన మంత్రినిమ్మల



విజయవాడ,జూలై9 : కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంఘమం దగ్గర రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జలహారతి ఇచ్చారు. వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూ లోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కూడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీం పట్నం పవిత్ర సంఘమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు. గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 3 వేల టీఎంసీలు నీరు వృథాగా సముద్రంలోకి కలసిపోతుంది.ఆ వరద నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా ఆ ఫలాలు కొంతమేర అయినా అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఐతే అప్పుడు 2014-19 లో ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో పట్టిసీమ కాదు, ఇది ఒట్టి సీమ అని ఏద్దేవా చేశారు అని అన్నారు. అలాంటి పట్టిసీమే కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపయోగపడిందని అన్నారు. పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకోవడం ద్వారా, కృష్ణా నది ఎగువన శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ కు ఉపయోగించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతేడాది రాయలసీమ లో ఏ రిజర్వాయర్లో చూసినా 90 నుండి 95 శాతం నీటి సామర్థంతో నీటిని నిల్వ చేయగలిగాం అని ఇది చంద్రబాబు గారి ముందు చూపు,వాటర్ మానజ్మెంట్ ద్వారానే సాధ్యమైందన్నారు. పట్టిసీమ ద్వారా 2014 -19 లో 263 టీ-ఎంసీ ల గోదావరి జలాలు కృష్ణా నదిలోకి ఎత్తిపోశాము. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయు నీటి మట్టం కంటే కూడా ఎక్కువ. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీ-ఎంసీ ల నీటిని తరలించాం. ఇది నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం కంటే ఎక్కువ అని వివరించారు. పట్టిసీమ వల్ల నాడు టీ-డీపీ ప్రభుత్వం హయాంలో 5 ఏళ్లలో కృష్ణా డెల్టాకు గోదారి జలాలు తరలించడం ద్వారా 50 వేలకోట్ల ఆదాయం సాధించడం జరిగింది. ఇలా కేవలం 1300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మిస్తే 50 వేల కోట్ల సంపదను రాష్ట్రప్రభుత్వానికి అందించిందని స్పష్టం చేశారు. ఇలా పట్టిసీమ కృష్ణా డెల్టాకు వరప్రదాయని అన్నారు. తద్వారా రాయలసీమను సైతం కరువు కాటకాల ద్వారా కాపాడింది అని తెలిపారు. పట్టిసీమతో పాటు- రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గత టీ-డీపీ పాలనలో రాష్ట్రంలో 1040 ఎత్తిపోతల పథకాలు ఉంటే, వీటి ద్వారా 8 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తే, గత పాలనలో 450 లిఫ్ట్ స్కీం లు మూతపడ్డాయని,ఈ లిఫ్ట్ స్కీమ్స్ ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరందని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మరలా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడిన లిఫ్ట్ స్కీమ్స్ అన్నిటినీ బాగు చేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని , మూతపడిన ప్రతి లిఫ్ట్ స్కీమ్ ను రిపేర్ చేసుకోవడానికి -టె-ండర్లు పిలచి , ఓ అండ్ ఎం కోసం కూడా -టె-ండర్లు పిలచి రైతులకు భారం కాకుండా చర్యలు తీసుకుంటు-న్నాం అని వివరించారు. వరద ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టు-ను సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన చంద్రబాబు గారిది. ఒక ఏడాది వర్షం పడి వరదలు వచ్చినా, మరో ఏడాది వర్షాలు పడక పోయినా నిల్వ చేసుకున్న నీటిని వినియోగించుకోవాలని సూచించారన్నారు. ఈ వాటర్ మానజ్మెంట్ లో భాగంగానే పులిచింతల ప్రాజెక్ట్ లో నేటికి కూడా ఇంకా 20 టీ-ఎంసీ ల నీరు నిల్వ ఉంది, గత ఏడాది కృష్ణా నదికి వచ్చిన వరద జలాలను 45 టీ-ఎంసీ ల నీటిని నిల్వ చేసుకుని తద్వారా ఈ వేసవి సాగు, తాగు నీటి అవసరాలకు వినియోగించుకున్నాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో వీటన్నిటినీ ప్రక్షాళన చేస్తున్నాం అని, గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పిదాలు, పాపాలు అన్నీకూడా శాపాలుగా వెంటాడుతున్నాయు అని వివరించారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా గేట్ల మరమ్మతులకు నిర్వహణ పనులకు మొదటి సంవత్సరమే 700 కోట్లు- ఖర్చు చేశాం. ఐతే గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఓ అండ్ ఏం పనులకు కనీసం 100 కోట్లు- కూడా ఖర్చు చేయలేదు అని విమర్శించారు. శ్రీశైలం ప్లంజ్ పుల్ దెబ్బతింటే 14 కోట్లు- కేటాయుంచి నష్ట నివారణ కు అంచనాలు రూపొందిస్తున్నాం అని, అదేవిధంగా ఏప్రన్, ఇతర రిపేర్లకు, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు 350 కోట్లు- మంజూరు చేసాం అని స్పష్టం చేశారు. గత 25 ఏళ్లలో ఎప్పుడూ లేనివిధంగా జూలై లో మొదటి వారంలోనే శ్రీశైలం కు వరద పరవళ్లు తొక్కుతోంది. చంద్రబాబు గారు గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అని తెలిపారు. ప్రతి ఎకరాకు నీరందించాలి అని చంద్రబాబు ఆశయం అని 2014 రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే గత 5 ఏళ్ల పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ అని అన్నారు. అప్పుల ఉబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు , పవన్ కళ్యాణ్ తోడుగా, మోదీ అండతో గాడిలోపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని, వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక పరిస్థితిని ఐసియు లోకి తీసుకు వచ్చాం అని అన్నారు.





# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్

మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్‌ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళు తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.



## దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ- ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దఢక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫెమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దఢక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది





# సిద్దూ కొత్త సినిమా బడాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది. రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.





## బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కోన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది



## నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జిమెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.




# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు.

## ఆగస్ట్7న కూలీ ప్రీ రిలీజ్ ఈవెంట్

తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ'. తమిళ టాప్ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అక్కినేని నాగార్జున, కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటు-డు సౌబిన్ సాహిర్, కట్టప్ప సత్యరాజ్ వంటి స్టార్స్ నటిస్తున్న ఈ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తూ చికిటు- అని సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగులోను ఈ సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. కూలీ తెలుగు హక్కులను రూ. 45 కోట్లకు కొనుగోలు చేసారు ఆసియన్ సురేష్. అయితే తెలుగు స్టేట్స్ లో భారీ ఓపెనింగ్ రాబట్టాలంటే ఇప్పుడున్న బజ్ సరిపోదు. అందుకోసం రజినీ రంగంలోకి దిగాలి. ఈ నేపథ్యంలోనే కూలీ తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. అందుకోసం ఆగస్టు 7 డేట్ ను ఫిక్స్ చేసారు తెలుగు పంపిణీదారులు. ఈ ఈవెంట్ కు సూపర్ స్టార్ రజనీకాంత్ తో పాటు- లోకేష్ కనగరాజ్, అక్కినేని నాగార్జున హాజరుకానున్నారు. కూలీ నుండి సెకండ్ లిరికల్ సాంగ్ ను ఈ వచ్చే వారం విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అక్కినేని నాగార్జున, పూజ హెగ్డే కాంబోలో రాబోతున్న ఈ సాంగ్ ను అనిరుద్ ఓ రేంజ్ లో ట్యూన్ చేసాడనే టాక్ ఉంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com